తల్లీ..కరుణించమ్మా..

వైభవంగా కొనసాగుతున్న దేవీ శరన్నవరాత్రోత్సవాలు



కేపీహెచ్‌బీకాలనీ కనకదుర్గాదేవి ఆలయంలో సరస్వతీ దేవీగా అమ్మవారు

కూకట్‌పల్లి జంట సర్కిళ్ల పరిధిలో దేవీ శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. సోమవారం అమ్మవారు వివిధ రూపాల్లో దర్శనమివ్వగా, భక్తులు ప్రత్యేక పూజలు, సామూహిక కుంకుమార్చనలు చేశారు. పలుచోట్ల అన్నదానాలు చేపట్టారు. అదేవిధంగా పలువురు కార్పొరేటర్లు, పార్టీల నాయకులు మండపాలు, ఆలయాలకు విచ్చేశారు.
– కూకట్‌పల్లి, జోన్‌బృందం



సుమిత్రనగర్ కనకదుర్గ ఆలయంలో సరస్వతీగా ..



మోతీనగర్ శంకరమఠంలో ..





పర్వత్‌నగర్‌లో అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహా బేగం



మూసాపేట నల్ల పోచమ్మ తల్లి ఆలయంలో ..



ఫిరోజ్‌గూడలో..



అంబేద్కర్‌నగర్‌లో పూజల్లో కార్పొరేటర్ శ్రావణ్‌కుమార్ తదితరులు



మూసాపేట్ యంగ్‌స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూజల్లో ఎమ్మెల్యే మాధవరం



ఏఎస్‌రాజునగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



హైదర్‌నగర్ డివిజన్, శ్రీనివాస కాలనీలో..

ఏకగ్రీవంగా నూతన కమిటీ ఎన్నిక



నూతన కమిటీ సభ్యులు

ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్ డివిజన్‌లోని శ్రీ కమల ప్రసన్న వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాత కమిటీ కాలపరిమితి ఫిబ్రవరిలో ముగియగా గత నెల అడ్‌హక్ కమిటీ వేసి ఆగస్టు 18 నుంచి ఎన్నికల ప్రక్రియ ప్రారంభించారు. ఇతర నామినేషన్లు రాకపోవడంతో 28న ఆదివారం సాయంత్రం 7 గంటలకు సంక్షేమ సంఘం కమిటీ హాల్‌లో పెద్దల సమక్షంలో ఎన్నికల అధికారి ఎం. జనార్దన్ సంక్షేమ సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. అధ్యక్షుడిగా ఏ. శ్రీశైలం, ఉపాధ్యక్షుడిగా ఎస్. రమణారావు, ప్రధాన కార్యదర్శిగా ఎన్.బి. చలమయ్య, కోశాధికారిగా జి. వెంకటరెడ్డి, సహాయ కార్యదర్శిగా ఎం. కనకచంద్రం, కార్యనిర్వాహణ కార్యదర్శిగా ఎం. శేఖర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశానికి హాజరైన కాలనీవాసులు వారిని శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన



ఆల్విన్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని ఆదిత్యనగర్ కాలనీవాసులు రూ. 60 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు జీహెచ్‌ఎంసీ ఇంజినీరింగ్ విభాగం, కాలనీవాసులతో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అవసరమున్న చోట్ల దశలవారీగా పనులు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ వర్కు ఇన్‌స్పెక్టర్ మహదేవ్, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న దసరా బొమ్మల కొలువు

శేరిలింగంపల్లి: దసరా బొమ్మల కొలువు ఆకట్టుకుంటోంది. శేరిలింగంపల్లి అలిండ్ ఎంప్లాయీస్ హౌసింగ్‌కాలనీలోని సాయికిరణ్ అపార్ట్‌మెంట్‌లో జలజకుమారి, మురళీధర్ కుటుంబం ప్రతియేటా ఈ బొమ్మల కొలువును ఏర్పాటు చేస్తున్నారు. ఈ బొమ్మల కొలువులో దశావతారాలు, కొండపల్లి బొమ్మలు, భాగవతం, రామాయణం, భగవద్గీత, చోటాభీమ్, చుట్కి, జగ్గు, కాలియా, రాజు, డోలు, పల్లెటూరు, సంత, బొమ్మలు, పెళ్ళి పల్లకి, బ్యాండు వారు గంగిరెద్దు, కాడెద్దులు, ఎద్దుల బండి, పక్షులు, జంతువులు, కూరగాయలు, పండ్లు, గుడిశెలు, పెంకుటిల్లు, తాటిచెట్లు, గీతకల్లు, కాకి నీళ్ళకుండ, ఏనుగు మావటివాడు, దాల్ హౌజ్, నీటి ఫౌంటెన్లు అమర్చారు.

పురస్కారాల ప్రదానం

సాక్షి, సిటీబ్యూరో: స్వచ్ఛంద సేవా సంస్థ తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ మాచవరం గౌరి శంకర్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని బాగ్ లింగంపల్లి సుందరయ్య కళానిలయంలో సోమవారం జాతీయ పురస్కారాలు ప్రదానం చేశారు. కూచిపూడి నృత్య విభాగంలో అవార్డులు అందుకున్న చిన్నారి నృత్య కళాకారిణులు ఆకెళ్ల శ్రీమయి మిహిర, కంచర్ల కోటి నాగ వైష్ణవి. ఇదే కార్యక్రమంలో కూచిపూడి నృత్య వ్యాప్తికి దశాబ్దాలుగా చేస్తున్న కృషికి గాను నాట్యాచార్యుల విభాగంలో మహానంది పురస్కారం అందుకున్న వెంపటి కూచిపూడి డ్యాన్స్ అకాడమీ నిర్వాహకులు, నాట్యాచార్యులు, డాక్టర్ వెంపటి లక్ష్మణ్ కుమార్. చిత్రంలో సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞ శర్మ, అఖిల భారతీయ విశ్వ కర్మ మహాసభ అధ్యక్షుడు కొల్లై జగన్నాథం తదితరులు ఉన్నారు.



స్వచ్ఛభారత్‌ను నిరంతరం కొనసాగించాలి

'ఎస్కీ' డైరెక్టర్ డా.రామేశ్వరరావు

రాయదుర్గం: స్వచ్ఛభారత్ ఉద్యమం నిరంతరం కొనసాగించాల్సిన అవసరం ఉందని 'ఎస్కీ' డైరెక్టర్ డాక్టర్ జి రామేశ్వరరావు అభిప్రాయపడ్డారు. గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా క్యాంపస్‌లో సోమవారం 'స్వచ్ఛతా హీ సేవా–2025' కార్యక్రమాన్ని నిర్వహించారు. క్యాంపస్‌లో అధికారులు, ఉద్యోగులు, ఫ్యాకల్టీ, విద్యార్థులు శుభ్రం చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఏడాదికి ఒక్కసారి కాకుండా ప్రతి మాసం ఒకరోజు మన పరిసరాలను మనమే స్వచ్ఛందంగా శుభ్రం చేసుకోవాలన్నారు. ఎస్కీ' క్యాంపస్‌లో ఇక నుంచి ప్రతి నెలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్లు ఆయన ప్రకటించారు. కార్యక్రమంలో ఎస్కీ సివిల్ ట్రాన్స్‌పోర్టేషన్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ ఆర్ వెంకట్‌రెడ్డి, కాలేజ్ చీఫ్ లక్ష్మీకాంతారావు, డాక్టర్ పి రాజారావు, ప్రొ.వెంకట్‌రెడ్డి, కె.జే.అమర్‌నాథ్ డాక్టర్ చంద్రకళ, డాక్టర్ యూఎస్ జ్యోతి, సయ్యద్ అజ్గర్, అనితా అగర్వాల్, డాక్టర్ విద్యాసాగర్, రామకిషోర్, పి.సాయికిషోర్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



క్యాంపస్ పరిసరాలను శుభ్రం చేస్తున్న విద్యార్థులు

ఎఫ్‌డీడీఐలో రక్తదాన శిబిరం

రాయదుర్గం: రక్తదానం చేయడానికి విద్యార్థులు, యు వత ముందుకురావా లని ఎఫ్‌డీడీఐ–హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ తేజ్‌లోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. రాయదుర్గంలోని ఎఫ్‌డీడీఐ క్యాంపస్‌లో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరాన్ని ఎఫ్‌డీడీఐ సోషల్ అండ్ ఎన్విరాన్‌మెంట్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, విద్యార్థులు రక్తదానం చేశారు. హిమాయత్‌నగర్‌లోని పివి నర్సింహారావు చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫ్యాకల్టీ డాక్టర్ రాంబాబు ముప్పిడి, అమిత్‌పురి, హుస్సేన్, జ్యోతిప్రియ, ఇళయరాజ, విద్యార్థులు రోషిత, లోకేష్‌శ్రీరామ్, సంతోష్, జీవా, పివి చారిటబుల్‌ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

సమాజ నిర్మాణంలో ఆర్‌ఎస్‌ఎస్‌ది పాత్ర కీలకం

బాలానగర్: సమాజ నిర్మాణంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కీలక పాత్ర పోషిస్తున్నదని ఆర్‌ఎస్‌ఎస్ సంభాగ్ ప్రచారం ప్రముఖ్ మరనపల్లి కల్లి నవీన్ అన్నారు. విజయదశమికి స్వయం సేవక్ సంఘ్ స్థాపించి వందేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా స్వయం సేవక్‌ల ఆత్మీయ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సేవా ద్వారా పరివర్తన వస్తుందన్నారు.



మాట్లాడుతున్న ఆర్‌ఎస్‌ఎస్ సంభాగ్ ప్రచారం ప్రముఖ్ నవీన్



ఉత్సవాల్లో స్వయం సేవక్‌లు

నిరుపేదలకు వరం సీఎంఆర్‌ఎఫ్

కుత్బుల్లాపూర్: నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి వరంలాంటిదని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. షాపూర్‌నగర్‌లోని కార్యాలయంలో వేముల సత్యనారాయణ, కుర్ర మణిశేఖర్ గౌడ్, మాధగుంట లక్ష్మికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఆర్థిక సాయం మంజూరు కాగా సోమవారం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహ కార్పొరేట్ స్థాయి వైద్యసేవలు అందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో లబ్ధిదారులు శివకుమార్ గౌడ్, కూన రాఘవేంద్రగౌడ్, కృష్ణ యాదవ్, జిమ్ వేణు, మహేందర్ రెడ్డి, మక్బూల్, మణికంఠ తదితరులు ఉన్నారు.

నోటీసు

మహా రాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

H.M.O.P. 87/2025

నాగిరెడ్డి అశోక్ కుమార్ రెడ్డి .... పిటీషనరు
Vs
కొండా మౌనిక @ నాగిరెడ్డి మౌనిక .... రెస్పాండెంటు

టు :
కొండా మౌనిక @ నాగిరెడ్డి మౌనిక, భర్త: నాగిరెడ్డి అశోక్ కుమార్ రెడ్డి, తండ్రి కొండా భాస్కర్ రెడ్డి, **వయస్సు:** 27 సంవత్సరములు, హిందూ, **నివాసం :** డోర్ నెం .8-17-175-13, సంజీవరెడ్డి నగర్, హెచ్.డి.ఎఫ్.సి, బ్యాంక్ ఎదురుగా, గిద్దలూరు టౌన్ మరియు మండలం, ప్రకాశం జిల్లా.
ప్రస్తుత నివాసం : భాషా నగర్, ఎస్.ఎమ్.కె. గ్రానైట్స్ అండ్ మార్బుల్స్ ఎదురుగా, పవర్ ఆఫీసు దగ్గర, గిద్దలూరు టౌన్ మరియు మండలం, ప్రకాశం జిల్లా.
ప్రస్తుత నివాసం : ఇ–బ్లాక్ 2302, కె.పి.హెచ్.బి., ఆర్.టి.ఓ. ఆఫీసు దగ్గర, కూకట్‌పల్లి, సి.పి. వన్ సిటీ, హైదరాబాద్, తెలంగాణ, పిన్ కోడ్ : 500 072.
సెల్ నెం.: 84648 76217, 99599 86454.

పై నెంబరు H.M.O.P. లోని పిటీషనరుకు నీవు భార్యవై ఉన్నందున, నీ నుండి విడాకులు మంజూరు చేయమని కోరుతూ పిటీషనరు నీ పైన పై కోర్టులో, పై నెంబరు H.M.O.P.ని దాఖలు చేసినందున, ఇందు విషయమై నీకు పలుమార్లు నోటీసులు పంపగా, అవి నీకు ముట్టని కారణము చేత, ఈ దినపత్రిక నోటీసు ద్వారా నీకు తెలియజేయునది ఏమనగా **17-10-2025వ తేదీన** పై కోర్టులో ఉదయం 10:30 గంటలకు నీవు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకొనవలసినది. లేని యడల నీ పరోక్షమందు H.M.O.P. పిటీషనును విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

వాయిదా : **17-10-2025**
మార్కాపురం.

ఎమ్.కాశీశ్వరరావు, పిటీషనరు తరపు అడ్వకేట్
మార్కాపురం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్.
సెల్:9391754698, 9618087029, 9618087029.



ఆల్విన్‌కాలనీ శిల్పా బృందావన్ విల్లాస్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



ఇందూ ఫార్చ్యూన్ విల్లాస్ క్లబ్ హౌస్‌లో ..



వెంకటరావునగర్‌లో ..

రామ.. రామ.. రామ.. ఉయ్యాలో..

కూకట్‌పల్లిలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



కూకట్‌పల్లిలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సతీమణి లక్ష్మీబాయి..

కూకట్‌పల్లి నియోజకవర్గంలో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. మహిళలు, యువతులు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి వేదిక వద్ద పెట్టి ఆడిపాడారు. అనంతరం ఐడీఎల్ రంగధాముని కొలనులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ప్రతిభ చూపిన వారికి బహుమతుల ప్రదానం కూకట్‌పల్లి ఐడీఎల్ చెరువు వద్ద ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ పాల్గొని మహిళలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ప్రతిభ చూపిన మహిళలు, యువతులకు బహుమతులు అందజేశారు. – కూకట్‌పల్లి, ఓల్డ్‌బోయిన్‌పల్లి



భారీ బతుకమ్మతో ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ కుటుంబ సభ్యులు



భారీ బతుకమ్మతో కూకట్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, కుటుంబ సభ్యులు



స్వాన్‌లేక్ గేటెడ్ కమ్యూనిటీలో..



కూకట్‌పల్లిలోని రామాలయం వద్ద ..



ఐడీఎల్ చెరువు కట్టవద్ద ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ తదితరులు



శ్రీ సాయి కాలనీలో మహిళలు, కార్పొరేటర్ ముద్దం నర్సింహాయాదవ్

ఓయూలో కాంట్రాక్టు ఉద్యోగుల మానవ హారం

లాలాపేట: ఉస్మానియా యూనివర్సిటీ నాన్ టీచింగ్ కాంట్రాక్టు ఉద్యోగులు సోమవారం ఆర్ట్స్ కాలేజీ ముందు మానవ హారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ దీర్ఘకాలికంగా అతి తక్కువ వేతనాలతో పని చేస్తూ శ్రమ దోపిడీకి గురవుతున్నామనీ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఓయూ పాలనా భవనం ఎదుట మహా ధర్నా కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఓయూ నాన్ టీచింగ్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యచందర్, ప్రధాన కార్యదర్శి చేర్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజావాణికి పండుగ ఎఫెక్ట్

కుత్బుల్లాపూర్: జంట సర్కిళ్ల పరిధిలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ఒక ఫిర్యాదు వచ్చింది. కుత్బుల్లాపూర్ ఉప కమిషనర్ నరసింహ అధ్యక్షతన పాపయ్య యాదవ్ నగర్‌లో రోడ్ నంబర్–2, రోడ్ నంబర్–7 స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని జేబీ నారాయణ యాదవ్ ఫిర్యాదు చేయగా, సంబంధిత శాఖ అధికారులు వెంటనే పనులు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రజావాణిలో ఒక ఫిర్యాదు వచ్చింది. దసరా పండుగకు ప్రజలు సొంత ఊర్లకు వెళ్లడంతో ప్రజావాణి బోసిపోయింది.

అక్రమ నిర్మాణంపై ఫిర్యాదు

సుభాష్‌నగర్: రోడ్డును ఆక్రమించి అక్రమ నిర్మాణం చేపడుతున్నారని అడ్డుకోవాలని కోరుతూ గాజులరామారం డివిజన్ మహదేవపురం సొసైటీ సభ్యులు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. కాలనీలోని ప్లాట్ నంబర్ జె–101, 102 లకు సంబంధించి పశ్చిమం వైపు ఉన్న 30 అడుగుల రోడ్డును ఆక్రమించి కొందరు గుర్తు తెలియని వ్యక్తులు రాత్రికి రాత్రే గది నిర్మించారని దీంతో రాకపోకలకు ఆటంకం కలుగనుందని, వెంటనే తగు చర్యలు చేపట్టాలని సంఘం అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి కోరారు. దీనిపై ఉప కమిషనర్ సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912225462